# Visit of NSA to Moscow (07-09 February 2023)

February 09, 2023

# మాస్కోలో ఎన్ఎస్ఏ పర్యటన (07-09 ఫిబ్రవరి 2023)

ఫిబ్రవరి 09, 2023

జాతీయ భద్రతా సలహాదారు (ఎన్ఎస్ఏ) శ్రీ అజిత్ దోవల్ 2023 ఫిబ్రవరి 07-09 మధ్య మాస్కోలో పర్యటించారు. ఆఫ్ఘనిస్తాన్‌పై 2023 ఫిబ్రవరి 08న జరిగిన భద్రతా మండళ్ల కార్యదర్శులు/జాతీయ భద్రతా సలహాదారుల 5వ బహుళపక్ష సమావేశంలో పాల్గొన్నారు. ఆతిథ్య దేశంతో పాటు భారత్, ఇరాన్, కజకస్థాన్, కిర్గిజ్‌స్తాన్, చైనా, తజికిస్తాన్, తుర్క్‌మెనిస్తాన్ మరియు ఉజ్బెకిస్తాన్ ప్రతినిధులు కూడా ఈ సమావేశంలో పాల్గొన్నారు. ఆఫ్ఘనిస్తాన్ ఎదుర్కొంటున్న భద్రతపరమైన మరియు మానవీయ సవాళ్లు మొదలైన వాటిని ఇందులో చర్చించారు.

ప్రాంతీయంగా లేదా అంతర్జాతీయంగా ఆఫ్ఘనిస్తాన్ తీవ్రవాదం మరియు ఉగ్రవాదానికి కేంద్రంగా మారకుండా చూడాల్సిన అవసరం ఉందని, అలాగే యూఎన్ఎస్సీఆర్ 1267లో పేర్కొన్న వాటితో సహా ఉగ్రవాద సంస్థలను ఎదుర్కొనేందుకు ఇంటెలిజెన్స్ మరియు భద్రతాపరమైన సహకారాన్ని మరింతగా పెంపొందించుకోవాలని ఎన్ఎస్ఏ తన ప్రసంగంలో తెలిపారు. ఆఫ్ఘన్ ప్రజల సంక్షేమాన్ని కాపాడటం మరియు వారి మానవీయ అవసరాలను తీర్చడానికి భారత్ అత్యంత ప్రాధాన్యం ఇస్తోందని పేర్కొన్నారు.

రష్యన్ ఫెడరేషన్ అధ్యక్షుడు శ్రీయుత వ్లాదిమిర్ పుతిన్‌తో కూడా ఎన్ఎస్ఏ శ్రీ అజిత్ దోవల్ సమావేశమయ్యారు. ద్వైపాక్షిక మరియు ప్రాంతీయ అంశాలపై విస్తృత చర్చలు జరిపారు. భారత్-రష్యా మధ్య ప్రత్యేకమైన మరియు విశిష్టమైన వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని మరింత ముందుకు తీసుకెళ్లేందుకు కృషి కొనసాగించాలని ఈ సందర్భంగా నిర్ణయించారు.

2023 ఫిబ్రవరి 09న రష్యన్ సెక్యూరిటీ కౌన్సిల్ కార్యదర్శి గౌరవనీయ నికోలాయ్ పట్రుషెవ్‌తో ఎన్ఎస్ఏ శ్రీ అజిత్ దోవల్

ద్వైపాక్షిక చర్చలు జరిపారు. ద్వైపాక్షిక సంబంధాలు, ప్రాంతీయ మరియు అంతర్జాతీయ పరిణామాలు సహా పలు అంశాలపై చర్చించారు. అలాగే, రష్యన్ ఫెడరేషన్ డిప్యూటీ ప్రధాని మరియు వాణిజ్య, పరిశ్రమల శాఖ మంత్రి గౌరవనీయ డెనిస్ మాంటురోవ్‌తో కూడా దోవల్ సమావేశమయ్యారు. ద్వైపాక్షిక రక్షణ మరియు ఆర్థిక సహకారానికి సంబంధించిన అంశాలపై చర్చించారు.

**మాస్కో**
**ఫిబ్రవరి 09, 2023**

DISCLAIMER: This is an approximate translation. The original is available in English on MEA’s website and may be referred to as the official press release.